


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 242 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 7 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :242 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 7 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం

వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష

పెన్ పవర్ డెస్క్:ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ముఖ్యమంత్రి వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె. అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు.



సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు

మిగతా 2లో



## అలా చేస్తే కేసులు వాపస్: మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

- బాధితులకు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకుంటామన్న న్యాయవాది
- కానీ ఈ కేసులో ఆమె తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం
- మంగ్లీ, ఆమె సోదరుడిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని వెల్లడి
- వీటికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న

మిగతా 2లో



## మెదక్‌లో దారుణం.. పసికందును రూ.1.50 లక్షలకు అమ్మేసిన నర్సు

- బిడ్డ చనిపోయిందని తల్లిని నమ్మించి మోసం
- రూ.1.50 లక్షలకు శిశువును విక్రయించిన వైనం
- ఐదు రోజుల తర్వాత తల్లికి తెలిసిన అసలు నిజం
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

మిగతా 2లో



## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

- విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్
- సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్
- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం... 39 వేల మందికి ఉద్యోగాలు
- నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దాం
- సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది.

మిగతా 2లో

## విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవు

- బందరు చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్న కొల్లు రవీంద్ర
- రోడ్లు, తాగునాటి సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి
- గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని విమర్శ

మిగతా 2లో



# తమిళ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్!

## విజయ్‌కు పోటీగా డీఎంకే, అన్నాడీఎంకే కలుస్తాయా?

- డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం
- రెండు పార్టీలు కలిసినా, ప్రభుత్వ ఏర్పాటుకు చిన్న పార్టీల సహకారం తప్పనిసరి
- అన్నాడీఎంకేతో కలవబోమన్న డీఎంకే నాయకుడు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త ట్విస్ట్! బద్ధ రాజకీయ శత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే ఈ ప్రచారాన్ని డీఎంకే పార్టీ కొట్టి వేయడం గమనార్హం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాలు గెలిచి, మేజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ (5) మద్దతిచ్చినప్పటికీ విజయ్‌కి బలం సరిపోలేదు. దీంతో విజయ్ ప్రమాణ స్వీకారం వాయిదా పడినట్లు కూడా వార్తలు వచ్చాయి.ఈ సమయంలో ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. తమకు తగినంత సంఖ్యాబలం ఉందని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు గవర్నర్‌కు సంకేతాలు కూడా పంపించినట్లు వార్తలు వస్తున్నాయి. చర్చలు జరిగాయని

మిగతా 2లో





## విద్యలో గాలిలో మేడలు వద్దు గట్టి పునాదే ముద్దు... అక్కడి నుంచే లోకేశ్ సంస్కరణలు

- పాఠశాల విద్యలో సమస్యలు గుర్తింపు.. సంస్కరణల అమలు
- పునాది దశ అభ్యసనాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు అమలు
- జీ-ఎఫ్ఎల్ఎన్, టీపీఆర్ఎల్‌తో ప్రాథమిక విద్యలోనే బలమైన పునాది
- ఫ్యాన్సీ విద్యా విధానాల జోలికి వెళ్లని మంత్రి లోకేశ్

పెన్ పవర్ డెస్క్:గాలిలో మేడలు కట్టొద్దు అని హితవు చెప్పే పెద్దలు నేలపై నిలబడమంటారు. సవాళ్లతో కూడిన విద్యాశాఖను చేపట్టిన నారా లోకేశ్ గాలిలో మేడలు కట్టే యంత్రాంగానికి అసలు మన విద్య ఎక్కడుందో చూడండంటూ

మిగతా 2లో

## విజయ్‌కు షాకిచ్చిన గవర్నర్.. ప్రభుత్వ ఏర్పాటుకు బ్రేక్

- రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్
- మ్యాజిక్ ఫిగర్ 118కి మరో 6 సీట్లు తక్కువగా ఉన్న వైనం
- 118 మంది సభ్యుల సంతకాలు ఉంటేనే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తానన్న గవర్నర్



పెన్ పవర్ డెస్క్:తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైన టీవీకే అధినేత విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ నుంచి ప్రతికూల స్పందన ఎదురైంది. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు,

మిగతా 2లో

## ఇరాన్ సహకరించకుంటే మళ్లీ బాంబుదాడులు మొదలవుతాయి

- ఇరాన్ ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసిపోతుందన్న ట్రంప్
- ఇరాన్ సహా అందరికీ హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుందని వెల్లడి
- లేదంటే గతంలో కంటే భీకరస్థాయిలో బాంబు దాడులు ఉంటాయన్న ట్రంప్

పెన్ పవర్ డెస్క్:ఒప్పందానికి ఇరాన్ సహకరిస్తే హర్మూజ్ జలసంధి తెరుచుకుని అంతా ప్రశాంతంగా ఉంటుందని, లేదంటే మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసిపోతుందని అన్నారు. అప్పుడు ఇరాన్ సహా అందరికీ హర్మూజ్

మిగతా 2లో






## ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..

### క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- శ్రీసిటీలో క్యారియర్ ఏసీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి
- రూ.1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.. 3000 మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు తన గదిని 17కేజ వద్ద ఉంచుతారని లోకేశ్ సరదా వ్యాఖ్య
- డేటా సెంటర్లను ఆకర్షించడమే కాదు, వాటి తయారీ వ్యవస్థనే నిర్మిస్తున్నామన్న లోకేశ్
- డేటా సెంటర్ల రంగంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# విద్యలో గాలిలో మేడలు వద్దు గట్టి పునాదే ముద్దు... అక్కడి నుంచే లోకేశ్ సంస్కరణలు

- మొదటి పేజి తరువాయి

ఆదేశాలిచ్చారు. విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, విదేశాల్లోనే వరల్డ్ బ్యాంకులో ఉన్నత ఉద్యోగం చేసిన లోకేశ్ విద్యాశాఖలో ఫ్యాన్సీ విదేశీ విద్యావిధానాలు అమలు చేయాలని యత్నించలేదు. గత పాలకుల మాదిరిగా టోఫెల్, ఐబీ అంటూ నేల విడిచి సాము చేయలేదు. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే, యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ నివేదికల మేరకు కనీస అభ్యసనా సామర్థ్యాలు విద్యార్థుల్లో లేవని గుర్తించారు. ఇవి పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**దేశంలోనే తొలిసారిగా .గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్**

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 38391 ప్రాథమిక పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (జీ-ఎఫ్ఎల్ఎన్) అమలు ఆరంభించారు. ప్రతీ విద్యార్థికి బలమైన పునాది అభ్యసనాలు ఒత్తిడితో కాదు, ఉల్లాసంతో, ఆటపాటలతో మొదలవ్వాలి. అందుకే మన ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతుల విద్యార్థుల కోసం గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీ-ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. మన ప్రాథమిక పాఠశాలల్లోకి అడుగుపెడితే, విద్యార్థులు పుస్తకాల్లోని అంశాలను బట్టీ పట్టడం కాకుండా, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, ఎడ్యుటైన్‌మెంట్ యాక్టివిటీస్ వంటి, బాలా ఫీచర్స్ వంటి బోధన ద్వారా ఎంతో సరదాగా, ఆహ్లాదకరంగా, ఆనందంగా, ఆడుతూ పాడుతూ నేర్చుతున్నారు. చిత్రాల ద్వారా అక్షరాలు నేర్చుకోవడం, ఆటల ద్వారా అంకెలు లెక్కించడం వంటి పద్ధతుల ద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషలను బోధిస్తున్నారు.జ్ఞానజ్యోతి, జ్ఞానప్రకాశ్ వంటి మాడ్యూల్స్ ద్వారా ప్రతి అక్షరాన్ని, ప్రతి శబ్దాన్ని అనుభూతి చెందుతూ విద్యార్థులు నేర్చుకుంటున్నారు. పెద్ద తరగతులకు వెళ్ళే వరకు వేచిచూడకుండా, మొదటి నుండే పునాదిని బలంగా నిర్మించడం గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రత్యేకత. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలకు అనుగుణంగా, వారి స్థాయిని అంచనా వేసి తదనుగుణంగా పాఠ్య ప్రణాళిక సిద్ధంచేశారు. రెగ్యులర్ క్లాసులు పూర్తయిన తరువాత మధ్యాహ్నం 1 గంట నుంచీ 3.30 వరకూ రెమెడియల్ సెషన్స్ కొనసాగిస్తున్నారు.

**సులభతర బోధనకు, బోధనాభ్యసన సామగ్రి పంపిణీ**

ఆంధ్రప్రదేశ్‌లో గ్యారెంటీడ్ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్ర శిక్ష పాఠశాలలకు, విద్యార్థులకు వివిధ రకాల బోధనా సామగ్రిని (టీఎల్ఎస్) అందజేశాయి. 2025-26 విద్యా సంవత్సరంలో సరఫరా చేసిన వస్తువుల వివరాలు ఇక్కడ ఉన్నాయి:

**అభ్యాస కిట్లు (లర్నింగ్ కిట్స్)**

1. జాదూయ్ పిటారా: ఇది ఆటల ద్వారా నేర్చుకోవడానికి రూపొందించిన ఒక మ్యాజిక్ బాక్స్ వంటి కిట్. ఇందులో ఆటబొమ్మలు, పజిల్స్, ఫ్లాష్ కార్డ్‌లు, కృత్యాధార బోధన కోసం అవసరమైన 62 వస్తువులు ఉంటాయి. ఇది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,000 పాఠశాలలకు అందించబడింది.
2. ఎఫ్.ఎల్.ఎన్ లెర్నింగ్ కిట్లు: స్కూల్ కాంప్లెక్స్ ద్వారా మిగిలిన 26391 పాఠశాలలకు పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యాలను పెంచడానికి ఇవి ఉపయోగపడతాయి.
3. ఎఫ్.ఎల్.ఎన్ ప్రింట్ రీచ్ మెటీరియల్: పాఠశాలల్లోని తరగతి గదులను అభ్యసన కేంద్రాలుగా మార్చడంలో ప్రింట్ రీచ్ మెటీరియల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది విద్యార్థులు తమ చుట్టూ ఉన్న వాతావరణం ద్వారా సహజంగా భాషను, అక్షరాలను నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఎఫ్.ఎల్.ఎన్ అమలులో భాగంగా వర్ణమాల, గుణింతాలు, సంఖ్యలు, కీలక పదాల చార్టులు, నిత్యం కొత్త పదాలను ప్రదర్శించే వర్డ్ వాల్, బొమ్మల కథల పుస్తకాలు, ఫ్లాష్ కార్డ్స్ కలిగిన రీడింగ్ కార్నర్స్, తరగతి గదిలోని వస్తువులకు బైలింగువల్ లేబులింగ్, విద్యార్థుల సృజనాత్మకతను చాటే వర్క్ డిస్ ప్లే, బొమ్మలతో కూడిన సూచన బోర్డులను ప్రభుత్వం అందించింది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థులు ఖాళీ సమయంలో కూడా నిరంతరం నేర్చుకుంటూ, చదువు పట్ల భయాన్ని వీడి పఠనాసక్తిని పెంపొందించుకుంటారు.
4. బీఏఎల్ఏ ఫీచర్లు: పాఠశాల భవనాన్ని కేవలం నాలుగు గోడల నిర్మాణంగా కాకుండా, ఒక సజీవ బోధనా సాధనంగా మార్చడమే బీఏఎల్ఏ యొక్క అసలు ఉద్దేశం. ఈ విధానం విద్యార్థుల విభిన్న అభ్యసన శైలులకు అనుగుణంగా ఉంటూ, చూసి నేర్చుకునే వారికి ఆకర్షణీయమైన చిత్రాలను, చేసి నేర్చుకునే వారికి నేలపై ఇంటరాక్టివ్ ఆటలను అందిస్తుంది. దీనివల్ల నెమ్మదిగా నేర్చుకునే పిల్లలు సైతం ఎలాంటి ఒత్తిడి లేకుండా విషయాలను సులభంగా అవగాహన చేసుకుంటారు. గోడలపై ఉండే సైన్స్ రేఖాచిత్రాలు లేదా స్థానిక మ్యాపులు పిల్లల్లో చక్కని జిజ్ఞాసను రేకెత్తించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా స్వతంత్రంగా ఆలోచించేలా ప్రేరేపిస్తాయి. చదువును నిజ జీవితంతో, స్థానిక సంస్కృతితో అనుసంధానించడం ద్వారా అభ్యసనం మరింత అర్థవంతంగా మారుతుంది.
5. చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నిచర్: కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలకు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చుని కృత్యాలు చేయడానికి అనువైన ఫర్నిచర్ ఇచ్చారు.
6. అవుట్ డోర్ ప్లే మెటీరియల్: శారీరక వికాసం, ఆటల ద్వారా అభ్యసనానికి కావాల్సిన వస్తువులను సరఫరా చేశారు.

**వర్క్ బుక్స్, మెటీరియల్ (75 రోజుల యాక్షన్ ప్లాన్)**

గ్యారెంటీడ్ ఎఫ్.ఎల్.ఎన్. కోసం ప్రత్యేకంగా రూపొందించిన 75 రోజుల యాక్షన్ ప్లాన్ బుక్స్ అందించారు.

స్థాయిల వారీ పుస్తకాలు: విద్యార్థుల స్థాయిని బట్టి స్ట్రీమ్ (Stream), మౌంటైన్ (Mountain), స్కై (Sky) అనే మూడు స్థాయిలలో విడివిడిగా యాక్టివిటీ షీట్లు, మెటీరియల్ ఇచ్చారు.

ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్: 1 ఒ 2 తరగతులకు ఒకటి, 3 నుండి 5 తరగతులకు మరొకటి చొప్పున టీచర్లకు గైడ్ బుక్స్ అందజేశారు.

# విజయ్‌కు షాకిచ్చిన గవర్నర్.. ప్రభుత్వ ఏర్పాటుకు బ్రేక్

- మొదటి పేజి తరువాయి

సంఖ్యాబలం విషయంలో స్పష్టమైన నిబంధనలను గవర్నర్ గుర్తుచేశారు. తగినంత మెజారిటీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేమని గవర్నర్ స్పష్టం చేయడంతో తమిళనాడులో రాజకీయ సస్పెన్స్ మరింత ముదిరింది.ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. అయితే ప్రస్తుత సమీకరణాల ప్రకారం టీవీకే బలం 108 సీట్లు (విజయ్ రెండు చోట్లా గెలవడంతో ఒక సీటుకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాబట్టి నికరంగా 107). మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ బలం 5 సీట్లు. దీంతో మొత్తం బలం 112 అవుతుంది. ఈ క్రమంలో విజయ్ పార్టీకి మరో 6 మంది ఎమ్మెల్యేల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీవీకేకు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.

విజయ్ గవర్నర్‌తో మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో పాటు మరికొన్ని చిన్న పార్టీలు తమకు మద్దతు ఇస్తున్నాయని, ప్రమాణస్వీకారం తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకుంటానని వివరించారు. అయితే, ముందే 118 మంది సభ్యుల సంతకాలతో కూడిన మద్దతు లేఖ ఉంటేనే ఆహ్వానిస్తామని గవర్నర్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

అన్నాడీఎంకే పార్టీకి ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం (సుమారు 35 మంది) విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), సీపీఐ (2), సీపీఎం (2) వంటి పార్టీల మద్దతు కూడగట్టడంపై టీవీకే నేతలు చర్చలు జరుపుతున్నారు.

ప్రస్తుతానికి ఈ 6 మంది ఎమ్మెల్యేల కొరత తీరితే తప్ప విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం లేదు. మే 9న ప్రమాణస్వీకారం చేయాలని టీవీకే భావిస్తున్న తరుణంలో, వచ్చే 24 గంటలు అత్యంత కీలకంగా మారనున్నాయి.

# ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..

ఏపీని పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రపంచ ప్రసిద్ధ ఎయిర్ కండిషనర్ల తయారీ సంస్థ 'క్యారియర్ గ్లోబల్' యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం క్యారియర్ సంస్థ సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.

**డేటా సెంటర్ల తయారీ హబ్‌గా ఏపీ**

అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత

కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు.ఈ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీసిటీని ఎంచుకున్నందుకు క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఆయన స్వాగతం పలికారు. ఈ పెట్టుబడి రాష్ట్ర డిజిటల్, పారిశ్రామిక అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. క్యారియర్ వంటి సంస్థల రాకతో, డేటా సెంటర్లకు అవసరమైన కీలక పరికరాల తయారీ స్థానికంగానే జరిగి, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుందని మంత్రి లోకేశ్ తెలిపారు.

# రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

**ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి**

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని, కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమో వారికి చెప్పాలని స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

**వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం**

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపీబీ సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

**17వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు**

**ఇంధన రంగం**

1. రిలయన్స్ ఇండస్ట్రీస్ - శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేల మందికి ఉద్యోగాలు
2. క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు, 40 మందికి ఉద్యోగాలు
3. క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు, 125 మందికి ఉద్యోగాలు
4. క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు 125 మందికి ఉద్యోగాలు
5. అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులు, 3375 మందికి ఉద్యోగాలు
6. యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు
7. అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్ విజయనగరం రూ.89 కోట్ల పెట్టుబడులు, 402 మందికి ఉద్యోగాలు
8. బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరు జిల్లా రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు
9. హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ, ఏలూరు జిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు, 150 మందికి ఉద్యోగాలు
10. ఎనర్జియా బయో ఫ్యూయల్స్ తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు
11. విభా బయో ఫ్యూయల్స్ తూర్పుగోదావరి జిల్లా రూ.67 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు
12. ఐటీసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.120 కోట్లు పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు,
13. డెల్టా బయోగ్యాస్ పలనాడు జిల్లా రూ. 100 కోట్లు పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగాలు

ఐటీ

14. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు
15. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులు, 721 మందికి ఉద్యోగాలు.
16. ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20 మందికి ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్

17. స్నేహా ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులు, 435 మందికి ఉద్యోగాలు

పరిశ్రమలు

18. గ్రిడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులు, 320 ఉద్యోగాలు
19. అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు
20. ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులు, 172 మందికి ఉద్యోగాలు
21. రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులు, 3 వేల మందికి ఉద్యోగాలు
22. చెట్టినాడ్ సిమెంట్స్ , పలనాడు జిల్లా, రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు
23. ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులు, 102 మందికి ఉద్యోగాలు
24. ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా రూ.51.65 కోట్ల పెట్టుబడులు, 50 మందికి ఉద్యోగాలు
25. హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్ తిరుపతి జిల్లా రూ.74.49 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు.

# అలా చేస్తే కేసులు వాపస్: మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

మైక్రోఫైనాన్స్ కేసులో గాయని మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన చేశారు. ఈ కేసులోని బాధితులకు మంగ్లీ, ఆమె సోదరుడు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకోవడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. మైక్రోఫైనాన్స్ కేసులో మంగ్లీ ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలలో కేసులు ఉన్నాయని తెలిపారు.

ఈ కేసులకు సంబంధించి వారు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మైక్రోఫైనాన్స్ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తాము డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసినట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఆయన తెలిపారు.మైక్రోఫైనాన్స్ పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మించి మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్లాది రూపాయల మోసగించారని పలువురు బాధితులు సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావును కలిశారు.

ఈ విషయం తెలుసుకోవడానికి సుబ్బారావు సంప్రదించగా, మంగ్లీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరోవైపు, తనపై దుష్ప్రచారం చేయడం ద్వారా న్యాయవాది సుబ్బారావు ప్రాచుర్యం పొందాలనుకుంటున్నారని మంగ్లీ అదే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తమిళ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్! విజయ్‌కు పోటీగా డీఎంకే, అన్నాడీఎంకే కలుస్తాయా?

- మొదటి పేజి తరువాయి

అన్నాడీఎంకే వర్గాలు ధృవీకరించాయని, కానీ ఫలితం ఏమిటనేది తెలియరాలేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే ఈ రెండు పార్టీలు కలిసినా (106 స్థానాలు) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన సంఖ్యా బలం ఉండదు. ఈ కూటమికి వీసీకే వంటి చిన్న పార్టీల మద్దతు అవసరం. అయితే అన్నాడీఎంకేతో తమకు ఎలాంటి పొత్తు ఉండబోదని డీఎంకే అధికార ప్రతినిధి ఎ.శరవణన్ తెలిపారు.

# ఇరాన్ సహకరించకుంటే మళ్లీ బాంబుదాడులు మొదలవుతాయి

- మొదటి పేజి తరువాయి

జలసంధి తెరుచుకుంటుందని పేర్కొన్నారు.ఇరాన్ నుంచి సహకారం లేకుంటే మునుపటి కంటే భీకరస్థాయిలో, మరింత తీవ్రతతో బాంబు దాడులు ఉంటాయని హెచ్చరించారు. యుద్ధం ముగింపు దిశగా ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు, మరింత వివరణాత్మక అణు చర్చల కోసం ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రెండు దేశాలు ఓ ఒప్పందానికి చేరువవుతున్నాయంటూ అమెరికా మీడియా సంస్థ ఒకటి తెలిపింది. అణు కార్యక్రమాల తాత్కాలిక నిషేధానికి ఇరాన్ ముందుకు రావడం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షలు ఎత్తివేయడం, ఇరాన్‌కు చెందిన నిధుల విడుదలకు అమెరికా అంగీకరించడం వంటివి ఈ ఒప్పందంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

# మెదక్‌లో దారుణం.. పసికందును రూ.1.50 లక్షలకు అమ్మేసిన నర్సు

మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. పుట్టిన పసికందు చనిపోయిందని తల్లిని నమ్మించిన ఓ నర్సు, ఆ శిశువును రూ.1.50 లక్షలకు విక్రయించింది. ఈ అమానవీయ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

**అసలేం జరిగిందంటే..!**

పాపన్నపేట మండలం లక్ష్మీనగర్ తండాకు చెందిన నస్రా ఫాతిమా సికింద్రాబాద్‌లోని మౌలాలిలో నివసిస్తోంది. ఏడు నెలల గర్భిణిగా ఉన్న ఆమె, ఇటీవల తన అత్తగారింటికి వెళ్లేందుకు మెదక్‌కు వచ్చింది. బస్టాండ్‌లో ఆమె చేతిలోని చిప్స్ ప్యాకెట్‌ను చూసిన కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనతో భయపడిపోయిన ఆమెను స్నేహితురాలు స్థానిక ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు శస్త్రచికిత్స చేయగా, ఫాతిమా ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, అదే ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న అక్తరీ బేగం, పుట్టిన పాప చనిపోయిందని ఫాతిమాను నమ్మించింది. నర్సు మాటలు నిజమని భావించిన ఫాతిమా, తీవ్ర దుఃఖంతో మూడు రోజుల తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లింది.

అయితే, ఐదు రోజుల తర్వాత ఓ వ్యక్తి ద్వారా తన పాప బతికే ఉందని ఫాతిమాకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించి, నర్సు అక్తరీ బేగంపై ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవు

బందరు (మచిలీపట్నం) చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన... ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కేవలం విమర్శలకే పరిమితమైన మాజీ మంత్రి పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. అభివృద్ధి పనులను ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 28 లక్షలతో పనులు చేపడుతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బందరు రూపురేఖలు మారుస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని, కరగ్రహారం లేఅవుట్ పేరుతో భూములను తక్కువకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి దోచుకున్నారని ఆరోపించారు. ఇనుము దొంగతనంపై పేర్ని నాని చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, నిరుపయోగంగా ఉన్న ఇనుమును ప్రజల అవసరాల కోసం వినియోగించడంలో తప్పులేదని మంత్రి స్పష్టం చేశారు.

# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

- మొదటి పేజి తరువాయి

కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి అన్నారు.

- మిగతా 2లో

# మే 9న 'డైరెక్టర్స్ సాబ్' లఘు చిత్రం విడుదలకు సిద్ధం

**బిమిలి, పెన్ పవర్,మే 06:**స్థానిక యువ కళాకారుల ప్రతిభతో తెరకెక్కిన స్వతంత్ర లఘు చిత్రం 'డైరెక్టర్స్ సాబ్' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భం గా విడుదల తేదీని బుధవారం అధికారికంగా ప్రకటించారు.విజయనగరం ధర్మపురిలోని సిరి సహస్ర నిలయం (జడ్పీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, 'చిన్న శీను సోల్జర్స్' అధ్య క్షురాలు సిరమ్మ ప్రచార చిత్రాన్ని ఆవిష్కరించా రు. చిత్ర బృందానికి ఆమె శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, యు వతలోని సృజనాత్మకతను వెలికితీసే ఇలాంటి స్వతంత్ర చిత్రాలు సమాజానికి మంచి సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్న యువ దర్శకులు, నటుల ను ప్రోత్సహించడం అవసరమని అన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయా న్ని సాధించాలని ఆకాంక్షించారు.'ఎపిక్ ప్రెసెంట్' యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల కానున్న ఈ చిత్రానికి కోరాడ సతీష్ దర్శకత్వం వహించా రు. ప్రధాన పాత్రల్లో రాజేష్, జై నివాస్ నటించా రు.

ఈ కార్యక్రమంలో దర్శకుడు కోరాడ సతీష్‌తో పాటు నటీనటులు,



చిత్ర బృంద సభ్యులు పా ల్గొన్నారు. తమ ప్రయత్నానికి మద్దతు తెలిపిన సిరమ్మకు చిత్ర యూనిట్ కృతజ్ఞతలు తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# బాలల హక్కులు,చట్టాలపై అవగాహన కళాజాత.



**గుమ్మలక్ష్మీపురం మే 06 పెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురంలో ఐసిడిఎస్,సిడిపిఓ విజయ గౌరీ ఆదేశాల మేరకు భద్రగిరి ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం గుమ్మలక్ష్మీపురం సంతలో బాలల హక్కులు,చట్టాలపై కళాజాత నిర్వహించారు. ఈ మేరకు సిడిపిఓ మాట్లాడుతూ,'బేటి బచావో - బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా బాలికలకు చదువు ప్రాముఖ్యతను గురించి,బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనర్థాలు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించి పోక్సో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌరమ్మ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# డి ఎం అండ్ హెచ్ ఓ అనిత ఆకస్మిక తనిఖీలు

**టెక్కలి, పెన్ పవర్ మే 6 :** టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె .అనిత బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఆమె సంతబొమ్మాళి, దండుగోపాలపురం, నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, చిన్నారులకు ఇస్తున్న వ్యాక్సినేషన్, టీకాలు నిల్వలు ఉష్ణోగ్రత నిర్వాహణ, రిజిస్ట్రేషన్ వంటి అంశాలను ఆమె పరిశీలించారు. అలాగే వేసవిలో డయేరియా ప్రబలకుండా డాక్టర్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులకు సకాలంలో హాజరై సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్లు విశ్వనాద్ ,గంగాధర్, నందిని, పరిమళ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# హెల్మెట్ దారుణతోనే ప్రాణాలకు రక్షణ

- టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి
- హెల్మెట్ వినియోగం పై టెక్కలిలో అవగాహన ర్యాలీ

**టెక్కలి, పెన్ పవర్ మే 6 :** హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ కలుగుతుందని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, డీఎస్పీ లక్ష్మణరావు అన్నారు. డివిజన్ కేంద్రం టెక్కలిలో బుధవారం అభయం హెల్మెట్ బ్యాంక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ డిగ్రీ కాలేజీ నుండి ప్రారంభమై ఇంద్ర చౌక్ వరకు సాగింది. అభయం హెల్మెట్ బ్యాంక్ ద్వారా హెల్మెట్ లేని వాహనదారులకు తాత్కాలికంగా హెల్మెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు స్వయంగా వాహనాలు నడుపుతూ హెల్మెట్ అవసరం, ప్రాణరక్షణలో హెల్మెట్ పాత్రను ప్రజలకు వివరించారు. అనంతరం ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ఆరు నెలల్లో జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలను 20 శాతం వరకు తగ్గించారన్నారు. హెల్మెట్ ధరించకపోతే రూ.1035 జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల టెక్కలిలో ఒక వ్యక్తి రెండు సార్లు హెల్మెట్ లేకుండా పట్టుబడి రెండుసార్లు రూ.1035 చొప్పున జరిమానా చెల్లించాల్సి వచ్చినప్పటికీ ఆ మొత్తంతో హెల్మెట్ కొనుగోలు చేయాలనే ఆలోచన చేయకపోవడం నిర్ల క్ష్యాన్ని సూచిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్పి అభయం హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ లేకుండా పట్టుబడిన వారికి తాత్కాలికంగా హెల్మెట్ అందజేసి, 48 గంటలలోపు తిరిగి ఇచ్చే సమయంలో కొత్త హెల్మెట్ కొనుగోలు చేయాలని ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 50 నుండి 70 వరకు రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని వాటిలో ఎక్కువగా హెల్మెట్ వినియోగం లేకపోవడమే ప్రాణనష్టానికి కారణమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. డిఎస్పి డి. లక్ష్మణరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో మోటార్ సైకిల్ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణా లను రక్షించుకోవాలని అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. కావున ప్రతి వాహనదారుడు బాధ్యతతో హెల్మెట్ ధరించి ప్రయాణించాలని డీఎస్పీ కోరారు. ఈకార్యక్రమంలో టెక్కలి అర్బన్ సీఐ ఏ. విజయ్ కుమార్ , టెక్కలి రూరల్ సిఐ శ్రీనివా సరావు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఆర్టీసీ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# ద్విచక్ర వాహన సాధకులు విధిగా హెల్మెట్ ధరించాలి.

### మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఎల్విన్ పేట ఎస్ఐ. శివ ప్రసాద్.



**గుమ్మలక్ష్మీపురం మే 06పెన్ పవన్.** మండలంలో గల స్థానిక ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ఎస్సై శివప్రసాద్ తమ సిబ్బందితో బుధవారం నాడు రహదారి భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ మేరకు ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ,వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని.రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి.మైనర్ బాలికలు వాహనాలు నడపరాదని.ద్విచక్ర వాహన చోధకులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అటువంటి వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ,మహేశ్వరరావు ఉన్నారు.

# బ్రేకులు ఫెయిలై జీపు బోల్తా... పలువురికి గాయాలు

**జి.మాడుగుల పెన్ పవర్ మే (06)** జి.మాడుగుల మండలం, జాతీయ రహదారి 516-ఈ వంజరి ఘాట్ మార్గంలో ములక్కాయపుట్టు గ్రామ సమీపంలో బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తా పడింది ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. జి.మాడుగుల నుంచి ప్రయాణికులతో తాజంగి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఘాట్ మార్గంలో బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనాన్ని అదుపుచేసేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. అప్పటికి వాహనం ఆగకపోవడంతో పక్కనున్న మట్టి రోడ్ వైపు వాహనాన్ని మళ్ళించాడు. ఆ సమయంలో ఎదురుగా ఉన్న బండరాయిని ఢీకొని అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జి.మాడుగుల మండలం బూసిపల్లి గ్రామానికి చెందిన జి.చంద్రమ్మ, సోలభం సచివాలయం-2 ఏ.ఎన్.ఎం ఈశ్వరమ్మ, జి.మాడుగుల చెందిన ఈశ్వరి, ములక్కాయపుట్టు గ్రామానికి చెందిన కిలో వినోద్ కుమార్, లాజర్, పెదకిల్తరి గ్రామానికి చెందిన కృష్ణవేణి, చింతల.దేవి, పెదబయలు మండలం కిండళం గ్రామానికి చెందిన కుముదు నాయుడు, అరకువేలి మండలం మాలివలస గ్రామానికి చెందిన కొర్ర చొంబాల, వంతల భూమిక, కిలో దొంబాయి, వంతల భాగ్యలక్ష్మిలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సులో చింతపల్లి మండలం తాజంగి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.



# దేవరాపల్లిలో జనాభా గణన హౌస్ లిస్టింగ్ పరిశీలన

### తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 6:**మండలంలోని దేవరాపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జనాభా గణన హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని జీకే వీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు బుధవారం పరిశీలించారు. కార్యక్రమం అమలు తీరును సమీక్షించి, గణకులు సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎటువంటి అపోహలు లేకుండా గణకులు కోరే సమాచారాన్ని సమగ్రంగా అందించాలని సూచించారు. సరైన సమాచారం ద్వారా దేశ అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా రూపకల్పన చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ మహేశ్వరి, మంజుల, సూపర్వైజర్ బాలమజ్జి పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# స్కూల్ అసిస్టెంట్‌కు వార్డెన్ బాధ్యతలపై వివాదం..???

### టెన్త్ ఫలితాలు పడిపోవడంతో ఆందోళనలో తల్లిదండ్రులు?

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 6:**స్కూల్ అసిస్టెంట్‌కు విధి విధానాలకు విరుద్ధంగా వార్డెన్ బాధ్యతలు అప్పగించనున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పై అధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు లేకుండానే మండలంలోని ఒక పాఠశాలలోని హెచ్ఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవలే గ్రేడ్-×× నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఒక ఉపాధ్యాయునికి ఆరు నెలలు కూడా పూర్తికాకముందే వార్డెన్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇదే సమయంలో పాఠశాలలో ఎస్జీటీలు, పీడీలు, పీఈటీలు ఉన్నప్పటికీ వారికి అవకాశం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికే పాఠశాలలో పదో తరగతి ఫలితాలు 70 శాతం వరకు పడిపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సబ్జెక్టు టీచర్లకు అదనంగా వార్డెన్ బాధ్యతలు అప్పగిస్తే మిగిలిన ఫలితాలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, డిప్యూటీ వార్డెన్ పదవిని కూడా స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) కు అప్పగించడంపై "అనుచిత లావాదేవీలు జరిగాయా?" అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పాఠశాల నిర్వహణపై తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సరైన విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్,మే06:**జీవీఎంసీ66 వార్డులో గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు అజీమాబాదు నందు సుమారు 20 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి విదితమే . సిసి రోడ్లను 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ దగ్గరుండి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సికిందర్ ,హుస్సేన్, వలీల్ ,ఖాన్, కాసిం, కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతుల్లో నమ్మకం పెరిగింది

- పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**పాడేరు, పెన్ పవర్, మే 6:**కూటమి ప్రభుత్వం అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతుల్లో నమ్మకం పెరిగిందని, తమ ఆస్తులు భద్రంగా ఉంటాయని భరోసా ఏర్పడిందని పాడేరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు.

బుధవారం పాడేరు మండలం కుజ్జెలి పంచాయతీ దిగు మోదాపుట్టు గ్రామంలో 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆమె అందజేశారు.

ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ రైతుల ఆస్తులపై రైతుల ఫోటోలు మాత్రమే ఉండాలనే సాంప్రదాయాన్ని గత ప్రభుత్వం పక్కనపెట్టి వారి ఫోటోలు ప్రచురించడం వలన రైతుల్లో అపనమ్మకం పెరిగిందన్నారు. తమ పాసుపుస్తకం పై మరొకరి ఫోటో ఉండడాన్ని ప్రజలు సహించలేదన్నారు.

అందుకే నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో భూమి పట్టాదారు పాసుపుస్తకాలపై రైతుల ఫోటోలతో ముద్రించి ఇస్తామని హామీ ఇచ్చారని, దానికి తగ్గట్టుగానే ఈరోజు రాజముద్రతో ఈ పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

అత్యంత పారదర్శకంగా సర్వే చేసి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గూగుల్ మ్యాపింగ్ తో సహా సరిహద్దులు ఎక్కడైనా పరిశీలించుకునే వెసులుబాటును కల్పిస్తూ ఈ పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి, పాడేరు,రాజూ చైర్‌పర్సన్ డప్పోడి వెంకటరమణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డబ్బాడి కుమారి, మాజీ చైర్మన్ సూరిబాబు, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, పాడేరు ఎమ్మార్వో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చింతపల్లి వారపు సంతలో కిషోర్ వికాసం పై కళాజాత కార్యక్రమం.




**చింతపల్లి పెన్ పవర్ మే 6.** వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా కిషోర్ వికాసం పై చింతపల్లి వారపు సంతలు కళాజాత కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషకాహార లోపం వల్ల కిషోర్ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్య వివాహాలు చైల్డ్ ట్రాఫికింగ్ కిషోర్ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాజాత నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సెక్టార్ సూపర్వైజర్ డి జయ భారతి అంగన్వాడీ కార్యకర్తలు సంతకు వచ్చిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. అలాగే తమ్మింగుల సచివాలయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాడేరు పండగకు చుట్టాలని రమ్మనలా.... వద్దా...?

- వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందించాలి
- OTP ల పేరిట ప్రజలను ఆకలితో ఉంచొద్దు
- అమర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు డిమాండ్



**పాడేరు, పెన్ పవర్, మే 6:**అల్లూరి జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, న్యూల పేరిట ప్రజలను ఆకలితో పస్తులుంచొద్దని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పత్రికా ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ దేశంలో చమురు నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గ్యాస్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మార్చి నుండి దేశంలో న్యూ+ ఉత్పత్తులు 30 శాతం పెరిగాయని, చమురు కొరత లేదని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం న్యూ+ +నూకు ఇబ్బంది లేదని, కొరత లేదని చెప్తూనే ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రోజున్నరలో గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇవ్వాలని అంటారని, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలు భయాందోళన చెందవద్దని, రోజుకు 2 లక్షలకు పైబడి డెలివరీలు అవుతున్నాయని అంటారని, ఇలాంటి మాటలు ప్రజలను మభ్యపెట్టడమే తప్ప మరొకటి కాదని విమర్శించారు.

బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని న్యూ పద్ధతిని, వఫ్‌జని తప్పనిసరి చేయడంతో ప్రజలు న్యూలు రాక, సాంకేతిక లోపాలతో చిన్నారి పిల్లలతో సహా ఆకలితో పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలంటే నిఘా వర్గాలతో అటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలే తప్ప ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని సూచించారు.

పట్టణ ప్రాంతంలో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు రిఫిల్‌కు అవకాశం కల్పించి, మధ్యలో గ్యాస్ అయిపోతే బుకింగ్ కాకుండా ఆదేశాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్కో కుటుంబంలో 6-7 గురు ఉంటారని, వేసవి సెలవుల్లో చుట్టాలు వస్తారని, అప్పుడు తక్కువ రోజులకే గ్యాస్ అయిపోతుందని, గ్యాస్ ఇవ్వకపోతే ఆకలితో ఉండటం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నారు.

కాల్ సెంటర్‌కు కాల్ చేస్తే 4 గంటల తర్వాత చేయమని రోజులు తరబడి కాలయాపన చేస్తున్నారని, బుకింగ్ 45 రోజుల తర్వాత ణూజ మెసేజ్ రావడానికి మరో 20-25 రోజులు పడుతుందని, దీంతో ప్రజలు గ్యాస్ లేక తమ పిల్లలతో సహా పస్తులుంటున్నారని ఆరోపించారు.

ప్రధానంగా పాడేరు పట్టణంలో ఈ నెలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఉన్నాయని, సుదూర ప్రాంతాల నుంచి ఒక్కో కుటుంబంలో పదుల సంఖ్యలో బంధువులు వస్తారని, ఇలాంటి తరుణంలో గ్యాస్ దొరకక పాడేరు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూ జాతరకు చుట్టాలను రావద్దని చెప్పలేక, రమ్మని చెప్పే ధైర్యం చేయలేక అయోమయంలో ఉన్నారని తెలిపారు.

జిల్లా స్థాయి అధికారులు సాంకేతిక లోపాలను సవరించి, సమస్య పరిష్కారం అయ్యేవరకు మాన్యువల్ పద్ధతిలో తక్షణమే గ్యాస్ సిలిండర్లు అందించాలని డిమాండ్ చేశారు. స్పందించి వెంటనే సమస్య పరిష్కరించకపోతే గ్యాస్ సిలిండర్లతో ప్రజల్ని కలుపుకొని ఐటీడీఏ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## పెదజడుమూరు భూవివాదానికి పరిష్కార దిశగా అడుగు



**ఎంఎల్సీసీ సమక్షంలో సోదరుల మధ్య ఒప్పందం**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 6:** మండలంలోని పెదజడుమూరు గ్రామంలో సోదరుల మధ్య నెలకొన్న భూవివాదం పరిష్కార దిశగా ముందడుగు పడింది. పిండి లక్ష్మణరావు, పిండి బాలకృష్ణల మధ్య పూర్వీకుల ఆస్తి పంచాయితీపై ఉన్న వివాదంపై తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో (ఎంఎల్సీసీ)మండల స్థాయి సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించగా, పరస్పర అంగీకారంతో భూమిని పంచుకోవడానికి సిద్ధమైనట్లు తహసీల్దార్ తెలిపారు.ఇందుకోసం వచ్చే వారం సర్వే నిర్వహించాలని నిర్ణయించారు.కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్,మండల అభివృద్ధి అధికారి రమణ బాబు పాల్గొని ఇరు వర్గాలను సమన్వయం చేసి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.

## కాలుష్యం బారి నుండి పారిశ్రామిక ప్రాంతానికి విముక్తి

**గాజువాక :పెన్ పవర్,మే06:**పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో కాలుష్యం లో చిక్కుకున్న పలు గ్రామాలకు మంచి రోజులు రానున్నాయి. భారీ వాహనాలు వై జంక్షన్ నుంచి ఆటోనగర్ లోకి వెళ్లే విధంగా నూతన రహదారి నిర్మాణానికి సిద్ధం అయ్యారు. పలు అధికారులు తో కలిపి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆయా ప్రాంతాల్ని పరిశీలించారు.




# పీఎం జన్మన్ పనులపై తనిఖీ.



- భూ సమస్యలపై సమీక్ష.
- లంబసింగి పాఠశాల భవనాలను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ.

**చింతపల్లి పెన్ పవర్ మే 6.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పీఎం జన్మన్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి స్థల సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నామని గ్రామస్తులతో చర్చించామన్నారు. లంబసింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పీఎం జన్మన్ స్థల ఏర్పాటు కు సంబంధించి తలెత్తిన సమస్యపై గ్రామస్తులతో ప్రాజెక్టు అధికారి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. స్థానికుల వినతులను పరిగణలోకి తీసుకున్న ఆయన సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతామన్నారు. ప్రతిపాదిత స్థలం పక్కనే ఉన్న భూమికి సంబంధించిన పూర్తి వివరాలను రెండు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని స్థానిక తహసిల్దార్ శంకర్రావుకు ఆదేశించారు. అనంతరం లంబసింగి లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. పీఎం జన్మన్ నిధులతో అక్కడ నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవన పనులను ఆయన పరిశీలించారు.

నాణ్యత పై ఆదేశాలు.

హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విద్య, వైద్యం అలాగే మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో పాటు ఏపీ ఎస్ ఎస్ ఏ అధికారి స్వామి నాయుడు, తహసిల్దార్ కే. శంకర్రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో శ్రీజ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్



**గాజువాక: పెన్ పవర్,మే06:**రెండు తెలుగు రాష్ట్రాల్లో గత ఐదేళ్ళుగా సామాజిక సేవలు అందిస్తోంది శ్రీజా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖ జిల్లా,గాజువాక పట్టణం,బీసీ రోడ్డులో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.స్వామి వివేకానంద మదర్ తెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో జరిగిన కార్యక్రమాన్ని ట్రస్ట్ ప్రతినిధి కొయిలాడ శ్రీనివాసరావు,సరస్వతి దంపతులు ప్రారంభిశీచారు.శ్రీజా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య సేవలు,అన్నదానం,విద్యా సహాయం,ఆర్థిక చేయూత,జంతు సేవ వంటి ఎన్నో సేవలు అందిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సూర్యమూర్తిని ఈ సందర్భంగా అభినందించారు.వేసవిలో దాహార్తిని తీర్చడం కోసం అనేక ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు.దారిన పోతున్న వాహన చోదకులకు,పాదచారులకు దగ్గరకు వెళ్లి మజ్జిగ పంపిణీ చేశారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ సాయిరాం.



**చింతపల్లి పెన్ పవర్ మే 6.** చింతపల్లి ఏరియా ఆసుపత్రిని బుధవారం ఎస్టీ కమిషన్ మెంబర్ కిలో సాయిరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పరుపులు సరిపోవడం లేదని అన్నారు. రోగుల సంఖ్య రోజు రోజుకి క్రమక్రమంగా పెరుగుతూ ఉండడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సంబంధించి నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల ప్రజలకు కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయని మిగతా 30 శాతం పనులు పూర్తికావడానికి 8 నుంచి 10 నెలల సమయం పట్టే అవకాశం ఉందని ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈ సమస్య ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలపై సిబ్బంది ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. అక్కడనుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. గిరిజన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పట్టాదారు పాసుపుస్తకాలు అలాగే గిరిజన విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇబ్బంది లేకుండా సకాలంలో జారీ చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణి, తహసిల్దార్ కే శంకర్రావు, ఉపతహసిల్దార్, ఏ టి డబ్ల్యూ జయ నాగలక్ష్మి, హెచ్ డబ్ల్యు ఓ లు పి.వినాయకరావు, కే పద్మావతి, సిహెచ్ శ్రీనివాసరావు, డి వేణుబాబు, ఏఎంసీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, ఎస్టీ సెల్ సెక్రెటరీ త్రినాధరావు, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సొ లభం నాగమనాయుడు, కే మధు, కే.గిరి జి గణపతి,డి బీధనురాం టిడిపి కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు మద్దతు

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 6** :జిల్లాలో ప్రాథమిక రంగానికి చెందిన పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను గుర్తించి, వారికి అవసరమైన అవగాహనతో పాటు ప్రోత్సాహం అందించాలనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, పర్యాటకం, డి.ఆర్.డి.ఏ., మెప్మా శాఖల అధికారులు తమ పరిధిలోని ఔత్సాహికులను పరిశ్రమల స్థాపన వైపు దారితీసేలా చైతన్యం కల్పించాలని సూచించారు. అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా బ్యాంకులతో సమన్వయం ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

పరిశ్రమల స్థాపనకు అనుమతులన్నీ సమయపాలనతో మంజూరు అయ్యేలా ఆర్‌టిఐహెచ్, పరిశ్రమల శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.క్లస్టర్ అభివృద్ధి కడియం మండలంలో పూల వ్యర్థాలను ప్రాసెస్ చేసే పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు హ్యాండ్‌హోల్డింగ్ అందించాలన్నారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద 2024--25 ఆర్థిక సంవత్సరంలో రూ.14.56 కోట్ల మార్జిన్ మనీతో తయారీ, సేవల రంగాల్లో 367 యూనిట్లు, 2025--26 సంవత్సరంలో రూ.18.84 కోట్ల మార్జిన్ మనీతో 353 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను ఎస్ఎల్ఏ గడువులోపు పరిష్కరించాలని, బ్యాంకుల్లో పెండింగ్ రుణ దరఖాస్తులను వేగవంతంగా మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో అమలవుతున్న వివిధ పారిశ్రామిక విధానాల కింద 12 క్లెయిమ్స్‌కు సంబంధించి సుమారు రూ.10.19 కోట్ల రాయితీ మొత్తాన్ని స్క్రూటినీ వెరిఫికేషన్ కమిటీ ఆమోదించినట్లు తెలిపారు.పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఏప్రిల్ 30 నాటికి 3,764 మందికి శిక్షణ పూర్తిచేసి, వారికి అవసరమైన పనిముట్ల కిట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసే దిశగా అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్ ఎమ్ సి కమిషనర్ రాహుల్ మీనా , రుడా వైస్ చైర్మన్ జీవి ఎస్ ఎన్ మూర్తి, డి ఐ సి జిఎమ్ శ్రీవనిధర్ రామన్, ఏపీ ఐ ఐ సిజోనల్ మేనేజర్ ఏ రమణ రెడ్డి, విద్యుత్ ఎస్ ఈ కె తిలక్ కుమార్ , ఇతర అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకర్లు6, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలపై గిరిజన మంత్రి స్పందించాలి.

**గిరిజన విద్యార్థుల మరణాలపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించాలి.**

**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్**

**గుమ్మలక్ష్మీపురం మే 06 పెన్ పవర్.**గిరిజన విద్యార్థులు మరణలపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి బి.అనిల్,గుమ్మలక్ష్మీపురం మండల కార్యదర్శి ఏ.గంగారావు.బుధవారం నాడు మండలంలో గల స్థానిక గిరిజన సంఘం భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.అనిల్ మాట్లాడుతూ,గత నెల 30 వ తేదీన దుడ్డుఖల్లు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి జీ.అఖిల్ మరణించడం బాధాకరమని.ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని,అంతేకాక సెలవుల్లో ఇళ్లకు వెళ్లిన విద్యార్థులను పూర్తిగా ఉపాధ్యాయులు యాజమాన్యం మాకు ఎటువంటి సంబంధం లేదు పూర్తి బాధ్యత తల్లిదండ్రులేదేనని ఉపాధ్యాయులు చెప్పడం చాలా బాధాకరమని,సెలవులకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థి విద్యార్థులను కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని అన్నారు.గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం పెట్టి ఆశ్రమ పాఠశాలలకు ఆరోగ్య కార్యకర్తలను నియామకం పై పెట్టి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.ఓకే నెలలో ఇద్దరు విద్యార్థులు మరణించడం గిరిజన మంత్రికి కనిపించడం లేదా అంటూ ఆగ్రహవ్యక్తం చేశారు.ఇప్పటికైనా గిరిజన శాఖ మంత్రి,అధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని,ప్రతి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.




02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కన్నుల పండువగా పైడిమారమ్మ సంబరాలు..



**కురుపాం, పెన్ పవర్, మే 6 :** కురుపాం మేజర్ పంచాయతీ గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ నూతన ఆలయ ప్రతిష్టానంతర మొదటి సంబరాలు (పండుగ) మంగళవారం ,బుధవారం వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన శక్తి వేషాలు ,ఎన్.కె.ఆర్ నృత్యాలయ విశాఖ ,చిన్నారులతో కూచిపూడి ,రేలారే రఘు జానపద పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అలాంటి బుధవారం ఉదయం చేపట్టిన శ్రీ పైడిమారమ్మ అనుపోత్సవం లో వేలాది గా ప్రజలు పాల్గొని ,సాంప్రదాయ నృత్యాలు తో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. పలు రంగాల్లో సేవలు అందించిన వారికి యువరాజ వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్ ఐ పి.నారాయణ రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పాడేరులో ముగిసిన 37వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

- రాష్ట్ర స్థాయి విజేత విశ్వ - బెంజిమెన్ ఎలెవన్ జట్టు
- రన్నరప్ గా పాడేరు భీమా ఎలెవన్ జట్టు
- ఈనెల 12న మోదకొండమ్మ అమ్మవారి పుట్టినరోజున ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం



**పాడేరు, పెన్ పవర్, మే 6:**పాడేరు ఎమ్మెల్యే, శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి 37వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ బుధవారంతో ముగిసింది.

ఈ టోర్నీలో రాష్ట్ర నలుమూలల నుండి 32 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ టోర్నీలో ఫైనల్ మ్యాచ్‌లో విశ్వ(గొండేలి)– బెంజ్‌మెన్ (వైజాగ్) జట్టుతో భీమా ఎలెవన్ పాడేరు జట్టు తలపడింది.

తొలుత బ్యాటింగ్ చేసిన విశ్వ(గొండేలి)– బెంజ్‌మెన్ (వైజాగ్) జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 142 పరుగులు చేసింది. 143 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన భీమా ఎలెవన్ పాడేరు జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 122 పరుగులు చేసి 21 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

గెలుపొందిన విశ్వ – బెంజిమెన్ ఎలెవన్ జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.1లక్ష నగదు, షీల్డ్, రన్నరప్ భీమా ఎలెవన్ పాడేరు జట్టుకు రెండో బహుమతిగా రూ.50వేలు, షీల్డ్ అందజేయనున్నారు. ఈ బహుమతులను ఈ నెల 12న శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి పుట్టిన రోజున ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు చేతుల మీదుగా అందజేయనున్నారు.

టోర్నీలో మ్యాచ్‌లను తిలకించేందుకు పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. టోర్నీని నిర్వాహక కమిటీ ప్రతినిధులు దుర్గారావు, నరేష్, సతీష్, మహేష్, ప్రసాద్ రాజు, మహేష్ తదితరులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# మలేరియా నివారణ చర్యలకు ప్రజలు సహకరించాలి

**డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 6:** ఏజెన్సీ గ్రామాలలో మలేరియా జ్వరాల నివారణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన గ్రామాల్లో స్ప్రేయింగ్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, ప్రజలు అందుబాటులో ఉండి మలేరియా సిబ్బంది చేపట్టే స్ప్రేయింగ్ కు సహకరించడంతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం.

దోమతెరలు సక్రమంగా ఉపయోగించడం.దోమల నివారణ మందులు వాడటం మొదలైన రక్షణ తప్పనిసరిగా పాటించాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ సూచించారు.

మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో

మలేరియా ఉధృతి అధికంగా వున్న గదబపాలెం పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.

గ్రామములో స్ప్రేయింగ్ ప్రగతి

,డ్రై డే కార్యక్రమం అమలు , రక్తపూతల సేకరణ సమాచారంతో పాటు మలేరియా బాధితుల వివరాలను పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బందితో సమీక్షించారు. తక్షణమే దోమతెరల పంపిణి చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాధి లక్షణాలు కనపడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని గ్రామస్థులకు సూచించారు.

# “విద్యుత్” శాఖ సిబ్బంది నిర్వాకం... రైతు పాలిట శాపం




**న్యాయ పోరాటానికి దిగుతామంటున్న పామాయిల్ తోట రైతు కుటుంబం**

**కొయ్యూరు, పెన్ పవర్ మే 6:** ముందుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, కొయ్యూరు విద్యుత్ శాఖ సిబ్బంది తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పామాయిల్ తోట రైతు బొంతు సుబ్రహ్మణ్యేశ్వర రావు కుటుంబం వాపోతోంది. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్ కు పొరుగున గల రాజవొమ్మంగి మండలం నుండి విద్యుత్ సరఫరా అవుతుంది. అయితే విద్యుత్తు లైన్లకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహించే జంగిల్ క్లియరెన్స్ లో భాగంగా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామానికి చెందిన బొంతు సుబ్రహ్మణ్యేశ్వరరావు కు చెందిన పామాయిల్ తోటలోని సుమారు 22 మొక్కల మట్టలను పరిమితికి మించి మొవ్వుల వరకు ఎటువంటి సమాచారం లేకుండా కాకరపాడు విద్యుత్ శాఖ సిబ్బంది నరికేసారని, తాము వాది స్తున్నా వినలేదని యజమాని రైతు భార్య లక్ష్మీ వాపోయారు. దీనివలన పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయి, ఏడాదికి సుమారు రూ.రెండు లక్షల 20,000 వరకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ముందే హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా తాము 78 పామాయిల్ చెట్లను కోల్పోయామని, ఇప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం వలన మరొక 22 చెట్లను కోల్పోవలసి వస్తుందని ఆమె కన్నీరుమున్నీరు అవుతున్నారు. తమకు నష్టపరిహారం ఇచ్చేవరకు న్యాయ పోరాటాన్ని ఆపేది లేదని, తాము పోలవరం జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించనున్నట్టు ఆమె తెలిపారు.

# 29 వ వార్డులో శ్రీ పోలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం

**కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్**




**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 6:**29 వ వార్డు అంగడిదిబ్బ పరిధిలో శ్రీశ్రీశ్రీ పోలమ్మ నూకాలమ్మ,ముత్యాలమ్మ అమ్మవార్ల 26 వ జాతర మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం జరిగిన పూజా కార్యక్రమాలలో ఆయన అమ్మవార్లను దర్శించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవార్లను వేడుకున్నారు. జాతర ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులతో కలిసి ఆయన సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు.

అనంతరం మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రాంతీయ సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మెన్ ప్రణవ్ గోపాల్. మాజీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి.మాజీ కార్పొరేటర్ సాదిక్ మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ, స్థానిక వార్డుఅధ్యక్షులు శ్రావణ్ .శేఖర్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**టెక్కలి, పెన్ పవర్ మే 6 :** కోటబొమ్మాలి మండలం రేగులపాడు జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదడంలో సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన పొట్నూరు బాలకృష్ణ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. బాలకృష్ణ టెక్కలి మెడిప్లస్ మెడికల్ షాపులో పనిచేస్తూ, విధులు ముగించుకుని బయలుదేరి వస్తున్నాడు. రేగులపాడు దాటిన తర్వాత ఆగి ఉన్న ఒక ట్రాక్టర్ ని బలంగా ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. సంఘటనలో తీవ్రంగా గాయపడి, తీవ్ర రక్తస్రావం జరగడంతో బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కమల, తల్లిదండ్రులు ఉన్నారు. ఈ మేరకు కోటబొమ్మాలి ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేరళ రాష్ట్రంలోకాంగ్రెస్ భారీ విజయం.

- కేరళలో కాంగ్రెస్ భారీ విజయం పట్ల కురుపాం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం.



**గుమ్మలక్ష్మీపురం మే 06 పెన్ పవర్.**కేరళ రాష్ట్రంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడిఎఫ్)అత్యధిక సీట్లతో విజయం సాధించడం పట్ల కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి ఈ మేరకు బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ.కేరళలో అధికారాన్ని చేజిక్కించు కొనేందుకు బిజెపి,బీజేపీ అగ్రనేతలు ప్రధాని మోదీ,అమిత్ షా ఎత్తుగడలను చిత్తుచేసి కూటమి ఎగ్జిట్ పోల్స్ ను మించి కాంగ్రెస్ నాయకత్వంలోనీ యూడీఎఫ్ భారీ విజయం సాధించిందని కొనియాడారు ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ మతాలు–కులాల పేరిట విభజించు–పాలించు అనే పాచిక పారలేదని,విజ్ఞులైన

ప్రజలు సమర్ధతకు,సమైక్యతకు పట్టం కట్టారని,ఈ ఫలితాలుప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని మరోమారు రూఢీచేశారన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హర్షం వ్యక్తం చేసినవారిలో కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల ఫ్రాన్సిస్,గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోలక జయరాం,మరియు కురుపాం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాలక సంపత్ కుమార్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్,మహిళ కాంగ్రెస్ నాయకురాలు గూనగంజి జమున,బిడ్డిక కళ్యాణి,తాడంగి సావిత్రమ్మ పాల్గొన్నారు.

## బెంగాల్ సహా మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంపై హర్షం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 6:** బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు భారీ మెజార్టీతో విజయాన్ని అందించారని గూడెం కొత్తవీధి మండలం బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకుడు బొండ్ల చిరంజీవి మాట్లాడుతూ, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటివరకు కొనసాగిన హింసాత్మక రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం ఇచ్చారని, ఓటు హక్కు ద్వారా మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా ఈ విజయం నిలిచిందని అన్నారు. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు మద్దతు తెలపడం పార్టీ అభివృద్ధి పథాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి ఎంపీటీసీ అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు రిమల రాజేశ్వరి మండలం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాలి



✷ సబ్కా రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్
✷ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 6:**రాష్ట్రంలో చిన్న, మధ్య తరగతి కాంట్రాక్టర్లు చేస్తున్న ప్రభుత్వ పనులకు సంబంధించిన బిల్లులను రెండు నెలలకోకసారి మంజూరు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (సబ్కా) రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ పనులకు సంబంధించిన సుమారు రూ.8 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. స్థానికంగా సబ్కా తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు చెల్లింపులు ఆలస్యంతో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.2, 500 వేల కోట్ల బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కారణంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్టర్లకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

అర్హత ఉన్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే నాణ్యమైన పనులు అందిస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లా సురేష్ కుమార్ మాట్లాడుతూ కనీసం రెండు, మూడు నెలలకు ఒకసారి కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో 2026--27 సంవత్సరానికి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ కార్యవర్గం:

జిల్లా అధ్యక్షుడిగా చల్లా సురేష్ కుమార్, గౌరవ సలహాదారు కార్యవర్గం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మేడ వెంకట కృష్ణ వర్మ ప్రసాద్, సలహాదారుగా ముత్యాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా మద్దాల ధర్మాజీ రావు, ఉపాధ్యక్షులుగా కె.వి. రామారావు గా, డి.ఎస్.ఎన్. రాజు, జి. రంగారావు, కార్యదర్శిగా బి. అప్పారావు, పులి రాంబాబు, జిల్లా కోఆర్డినేటర్గా వేములపల్లి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శులుగా ఎస్.కే. జిలానీ, ఎన్. శివరామకృష్ణ, కె. కృష్ణమూర్తి, ఎన్. గోపాల కృష్ణ, వేగి కృష్ణాజీ కార్యవర్గ సభ్యులుగా దుర్గ ప్రసాద్, పి.ఎల్.వి. రమణ, బి. శ్రీనివాస్, కె. వెంకటేశ్వర రావు, సిరిగిన శ్రీనివాస రావు ఎంపికయ్యారు.

# రేషన్ కార్డు దారులు ఈ కేవైసి పూర్తి చేసుకోవాలి

✷ జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 6 :**తూర్పు గోదావరి జిల్లాలో 23,871 మంది రైస్ కార్డులకు సంబంధించిన యూనిట్లు సభ్యుల ఈ-కేవైసీ పెండెన్సీని ఉందని, వెంటనే ఈ కేవైసి పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ బుధవారం విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఏఎస్ఓలు, సీఎస్ డీటీలు తమ పరిధిలో వీఆర్వోలు, ఎఫ్పీఎస్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేసి, పెండింగ్లో ఉన్న యూనిట్ల ఈ-కేవైసీని ఈ పాస్ యంత్రాలు లేదా గ్రామ ,వార్డు సచివాలయాలు మొబైల్ యాప్ ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తి చేయించాలని తెలిపారు.ఈ-కేవైసీ చేయని కార్డుదారుల వివరాలు తహసీల్దార్ల లాగిన్లు, వీఆర్వో లాగిన్లు, ఎఫ్పీఎస్ డీలర్ల ఈ పిడి ఎస్ లాగిన్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ జరుగు తున్నందున, ఈ-కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులు తమకు సమీపంలోని ఎఫ్పీఎస్ దుకాణాలకు వెళ్లి వెంటనే ఈ-కేవైసీ చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని మండలాల వారీగా మొత్తం కార్డులు పెండింగ్ ఈ-కేవైసీ వివరాలు, రంగంపేట మండలంలో 56,395 కార్డుల్లో 54,904 పూర్తి కాగా 623 పెండింగ్లో ఉన్నాయి; రాజమహేంద్రవరం (అర్బన్)లో 2,38,884లో 2,34,700 పూర్తి, 1,087 పెండింగ్; రాజనగరం 1,04,026లో 1,01,811 పూర్తి, 900 పెండింగ్; రాజమహేంద్రవరం (రూరల్) 1,47,035లో 1,44,119 పూర్తి, 1,076 పెండింగ్; బిక్కవోలు 60,732లో 59,556 పూర్తి, 491 పెండింగ్; రాయవరం 56,329లో 55,338 పూర్తి, 375 పెండింగ్; కోరుకొండ 75,770లో 74,251 పూర్తి, 695 పెండింగ్; మండపేట 1,17,888లో 1,15,785 పూర్తి, 863 పెండింగ్; కపిలేశ్వరపురం 60,071లో 58,906 పూర్తి, 550 పెండింగ్; గోకవరం 62,981లో 61,935 పూర్తి, 477 పెండింగ్; సీతానగరం 65,342లో 64,201 పూర్తి, 560 పెండింగ్; కడియం 82,880లో 81,579 పూర్తి, 569 పెండింగ్; అనపర్తి 58,744లో 58,022 పూర్తి, 297 పెండింగ్; దేవరపల్లి 71,992లో 69,555 పూర్తి, 923 పెండింగ్; గోపాలపురం 58,260లో 56,206 పూర్తి, 842 పెండింగ్; ఉండ్రాజవరం 66,034లో 64,301 పూర్తి, 560 పెండింగ్; నల్లజర్ల 76,748లో 74,611 పూర్తి, 792 పెండింగ్; తాళ్లపూడి 46,654లో 45,355 పూర్తి, 568 పెండింగ్; పెరవలి 65,874లో 64,314 పూర్తి, 536 పెండింగ్; కొవ్వూరు 93,991లో 91,282 పూర్తి, 1,297 పెండింగ్; చాగల్లు 59,156లో 57,746 పూర్తి, 614 పెండింగ్; నిడదవోలు 97,692లో 95,603 పూర్తి, 832 పెండింగ్ ఉన్నాయి.ఈ-కేవైసీ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, మిగిలిన పెండెన్సీని త్వరితగతిన పూర్తిచేయాలని ఈ మేరకు జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

# యువతను మార్గదర్శనం చేసే క్రీడలే నిజమైన సంపద









✷ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి

**గంగవరం, పెన్ పవర్, మే 6:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గంగవరం యువసేన, ఓల్డ్ టైగర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ కలుముల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. తొలిత స్వర్గీయ కలముల కామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని, సమాజంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయని, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయని వివరించారు. స్వర్గీయ కలముల కామరాజు సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి విద్యాభివృద్ధికి చేసిన సేవలను ఆయన కొనియాడారు ఆయన సొంత భూములను పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు కేటాయించడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తిని మాజీ సర్పంచ్ కలుముల అక్కమ్మ వారి కుమారులు కొనసాగించడం అభినందనీయమని ఆయన అన్నారు. క్రీడా మైదానాల అభివృద్ధి, అవసరమైన సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక జూనియర్ కాలేజీలో సైన్స్ గ్రూపుల ఏర్పాటు కోసం వచ్చిన వినతిపై స్పందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గంగవరం ఓల్డ్ టైగర్స్ జగ్గంపాలెం టీముల మధ్య జరిగిన క్రికెట్ పోటీలను ఆయన బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన గంగవరం ఓల్డ్ టైగర్స్ టీంకు ఎస్సై వెంకయ్య బహుమతి ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్ కు 62 టీంలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బేబీ రత్నం, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ స్వప్న కుమారి, మాజీ సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, బీజేపీ సీనియర్ నాయకులు బుల్లి కొండలు, ఎస్సై వెంకయ్య, జనసేన అధ్యక్షుడు సిద్దు ,మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి సంతోష్ కుమార్ ,యువసేన, ఓల్డ్ టైగర్స్ సభ్యులు కళ్యాణ్, వెంకటరమణ, శేషాచార్యులు, జయకృష్ణ రాంబాబు, సుజీన్, సతీష్, స్వామి, అనిల్ ,యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త' విజన్తో మహిళలకు స్వావలంబన



మెప్మా పిడి టి. కనక రాజు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 6:**స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న వ్యాపారాలను ప్రారంభించి, ప్రభావవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం క్వారీ మార్కెట్ సెంటర్ లో ఎగ్ కార్ట్ యూనిట్ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త " విజన్లో భాగంగా ప్రభుత్వం ఉచితంగా అందజేసిన సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ గల ఎగ్ కార్ట్ యూనిట్ను ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనక రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మెప్మా మిషన్ డైరెక్టర్ నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లాలో స్పెషల్ ప్రాజెక్టుల కింద అరకు కాఫీ, చాయ్ రాస్తా, ఫిష్ బైట్ వంటి యూనిట్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. సంబంధిత సంస్థలతో మహిళా సంఘాలకు అవగాహన సదస్సులు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. మెప్మా యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే మహిళలు నగర పాలక సంస్థలోని మెప్మా విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొమ్ముల దత్తు, మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి, జిల్లా సిబ్బంది శ్రీమతి పి. శ్రీదేవి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ శ్రీమతి వి. రామలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యమృగాల పరిరక్షణ బాధ్యత మన అందరిదీ



**ఏలూరు మార్చి 6 పెన్ పవర్:** వన్య మృగాల పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని పెదపాడు గ్రామ పెద్దలు ఉద్ఘాటించారు. బుధవారం పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ పెద్దలు అక్కినేని శ్రీరామకృష్ణ అభయారణ్యాలు గురించి విద్యార్థులకు వివరిస్తూ మన భారతదేశంలో ఎన్నో రకాల వన్యమృగాలు ఉన్నాయని,తూర్పు ఆఫ్రికా, దక్షిణాఫ్రికా ఖండాల తర్వాత భారత ఉపఖండంలోనే యెన్నోరకాల వన్య మృగాలు ఉన్నాయి. మనదేశంలో 14 శాతం భూభాగంలో మాత్రమే అడవులు ఉన్నాయి.ఈ అడవులలోనూ,వీటిలో ప్రత్యేకంగా ఏర్పరిచిన అభయారణ్యాలలో,నేషనల్ పార్కులతో వన్యమృగాలు పరిరక్షింప బడుతున్నాయని,దేశపు పశ్చిమ ప్రాంతాన ఉన్న ఎడారులలో, ఈశాన్య భారతదేశపు కొండ ప్రాంతాలలో, కోస్తా ప్రాంతాలలో యెన్నోరకాల వన్య మృగాలు కనిపిస్తాయి అన్నారు.అండమాన్ నికోబార్, లక్షద్వీపాలలో కూడా సాగర జంతువుల పరిరక్షణ కేంద్రాల్ని, జలశయాల్ని ఏర్పరిచారన్నారు.అని విపులంగా అర్థమయ్యే రీతిగాతెలియపరచి, విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడుగుట జరిగినది. తదుపరి విద్యార్థిని విద్యార్థుల చేత తెలుగు పద్యాలు,వేమన శతక పద్యాలు చెప్పించడం జరిగినది. అనంతరం రిసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్, పంతుల జోగారావు రచించిన చిట్టిబాబు చిట్టి కథలు అనే పుస్తకంలోని చిన్నారి చిట్టెలుక సాహసాలు - మరుగుజ్జుల రాజ్యం అనే కథలను విద్యార్థులచే చదివించడం,పుస్తక పఠనం చేయించడం జరిగినది. తర్వాత ఆటవిడుపుగా క్రికెట్ ఆటను నేర్పించడం, ఆడించడం జరిగినది.వినోదం కొరకు బాలికలచే వివిధ పాటలు పాడించడం కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమములో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు,33 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.పాల్గొనిన విద్యార్థిని,విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

# మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్ఐ వెంకయ్య



**గంగవరం, పెన్ పవర్, మే 6:** మహిళల భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని గంగవరం ఎస్ఐ వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, వారి భద్రతకు భంగం కలిగించే ఏ చర్యలనైనా సమాజం కలిసి అరికట్టాలని అన్నారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తన, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, దుర్భాషలాడటం వంటి చర్యలు చట్టపరంగా నేరాలని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం పోలీస్ శాఖ మహిళల రక్షణ కోసం పలు చర్యలు తీసుకుంటోందని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత చట్టాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు.

మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు ఎదురయ్యే సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, వారి రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు

## మేయర్ పదవి రేసులో ఆశావహులు..?

**ఏలూరు మే 6 పెన్‌పవర్ :** ఏలూరు నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీకాలం ఈఏడాది జూన్ 27వ తేదీతో ముగియనుంది. ఈ నేపధ్యంలో వైకాపా తరపున మేయర్ పదవి ఆశిస్తున్న అశావహుల పేర్లు పార్టీ వర్గాల్లో చక్కెర్లు కొడుతున్నాయి.2022 నగరపాలక సంస్థ ఎన్నికల్లో 50 డివిజన్లకు గాను వైసీపి 47 డివిజన్లలో విజయం సాదించింది.మూడు డివిజన్లలో తేదేపా అభ్యర్దులు గెలుపొందారు.ప్రస్తుతం నగర పాలక సంస్థ పాలక వర్గంలో వైసీపీ పాలక వర్గ సభ్యులు తేదేపాకి మద్దతు ప్రకటించడంతో పాలకవర్గం కార్పోరేటర్లలో 36 మంది అభ్యర్దులు తేదేపాకి మద్దతు ప్రకటించడంతో జాబితా 39కి చేరుకొంది.దీంతో టిడిపి నగర పాలక సంస్థపై పట్టు సాధించింది.మిగిలిన11 మంది వైసీపీ సభ్యులు ఎటూ తేల్చుకోలేక స్దబ్దతగా ఉండి పోయారు.వచ్చే నగరపాలక సంస్ద ఎన్నికలలో వైకాపా సభ్యులలో మేయర్ పదవి ఆశిస్తున్న ఆశావహుల జాబితా వైకాపా వర్గాల్లో ప్రచారంలో ఉంది.మేయర్ పదవి ఆశిస్తున్న వారిలో 15వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము,మరో ఇద్దరు తుమరాడ శ్రవంతి,గేదెల సూర్యప్రకాష్ పేర్లు చక్కెర్లు కొడుతున్నాయి.వీరిలో 15వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము గత 30 య్సూళ్లుగా కాంగ్రెస్, వైసీపీ రాజకీయాలలో ఉన్నారు.రెండు సార్లు వార్డు మెంబర్ గానూ, ఒక పర్యాయం ఎంపిటీసీ గానూ ప్రస్తుతం నగర పాలక సంస్దలో కార్పోరేటర్ గా కొనసాగుతున్నారు.2004 నుండి వైఎస్ఆర్ అభిమామానిగా కొనసాగుతున్నారు.ఈ నేతృత్వంలో నగర పాలక సంస్ద రాజకీయ సమీకరణల నేపధ్యంలో ఆశావహుల ఆశలు ఏమౌతాయో వేచిచూడాల్సిన పరిస్దితి ఉంది

## ఐదవ షెడ్యూల్ చట్టాల అమలుకు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి



**చింతూరు, పెన్ పవర్, మే 6:**ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టాలు, జీఓలు పటిష్టంగా అమలు కావాలంటే ఆదివాసి నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగస్తులు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని చింతూరు డివిజన్ ఆదివాసి ప్రచార కార్యదర్శి పోడియం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఎటపాక మండలం విసాపురం పంచాయతీ ఎర్రగట్టు గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసి పెద్దలు, యువతీ యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ, ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో పీసా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, పీసా కమిటీలకు శిక్షణ తరగతులు నిర్వహించి చట్టాలపై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తీసుకువచ్చి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల నిర్వాసితులైన ఆదివాసులకు పూర్తి స్థాయిలో పునర్వాసం కల్పించి, భూ స్వాధీన చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా చెల్లించిన తర్వాతే కాలనీలకు తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో బినామీ వ్యవస్థను నిర్మూలించి, గిరిజనేతరుల వలసలను అరికట్టాలని సూచించారు. ఆదివాసి యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించాలన్నారు. కైకర్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పెద్దలు, పూజారులకు నెలకు రూ.10,000 గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి ఆదివాసీల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు పునర్వాసంలో భాగంగా ఇళ్లు, భూములు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకురాలు సావిత్రి, కారం సంకురమ్మ, పెనుబల్లి సురేష్, పెనుబల్లి రాజులు, పటేల్ తురస భద్రయ్య, సోడి శంకర్, యూత్ నాయకులు పరిష్కా గంగు, కాకరమేష్, సున్నం పంతులు, పరిష్క శ్రీను, పెనుబల్లి ముద్దరాజు, తురాస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో స్వచ్ఛ పదం కార్యక్రమం పై అవగాహన.. జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్..



**అడ్డతీగల, పెన్ పవర్, మే 06:**గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛ పదం కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డతీగలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) చంద్రశేఖర్ హాజరై, ప్రత్యక్షంగా పనులను పర్యవేక్షించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు.

3 కిలోమీటర్ల మేర చెత్త తొలగింపు,?ఈ కార్యక్రమంలో భాగంగా సీతపల్లి జంక్షన్ నుండి వేటమామిడి వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. రహదారులు శుభ్రంగా ఉంటేనే గ్రామాల రూపురేఖలు మారతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, అది నిరంతర ప్రక్రియ అని డిపిఓ స్పష్టం చేశారు.

ప్రతి గ్రామంలోని వీధి, వీధినా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని, స్థానిక అధికారులు విధిగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి అని ?చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.

అనంతరం, మండలంలోని ధాన్యంపాలెం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి పర్యటించారు. స్వయంగా ఇంటింటికీ వెళ్లి ,గ్రామస్తులతో మాట్లాడారు. వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలను పొడిగా, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛ పదం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ అధికారులు, సచివాలయ , పంచాయతీ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పెదవేగి డిపిటీసీ చీఫ్ లా ఇన్స్ట్రక్టర్ (సిఎల్ఐ) ఆకుల రఘు**






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 06:**సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పెదవేగి డిపిటీసీ చీఫ్ లా ఇన్స్ట్రక్టర్ (సిఎల్ఐ)

ఆకుల రఘు సూచించారు. భారత ప్రభుత్వ ఆదేశాలమేరకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని వెబ్, నెట్ వర్క్, టెలీ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ జాగరూక్త దివాస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన, అసోసియేట్ డీన్ డాక్టర్ పులి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి

ఆకుల రఘు మాట్లాడుతూ

అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. చరవాణిలకు వచ్చే తెలియని సందేశాలు, లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని చెప్పారు. పొరపాటున వాటిపై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ములు, విలువైన డేటాను చోరీ చేస్తున్నారని చెప్పారు.

మోసాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మనల్ని మనమే రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కంప్యూటర్ పాస్వర్డ్ లను క్రమం తప్పకుండా మార్చుకోవాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఆర్థిక సమాచారాన్ని ఆన్లైన్లో పంచుకోకూడదన్నారు. మనకు తెలియని వై -ఫై నెట్ వర్క్, హాట్ స్పాట్ లనున్ వినియోగించకూడదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా పొరపాటున లింక్ పై క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకుంటే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని వివరించారు. ఏపీ నిట్ డీన్ అండ్ ప్లానింగ్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా యువతకు దిశానిర్దేశం చేయాలని వివరించారు. అనంతరం డాక్టర్ సందీప్ ముఖ్య అతిథి ఆకుల రఘును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ శీనివాసన్, వెబ్ నెట్ వర్క్ సూపర్వైజర్లు ఆనంద్, చైతన్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మమతా ఆరాచక పాలన.. అంతమయ్యేవరకు పాదరక్షలు విడిచాను ..

**ఘోరపరాజయం తో నేడు పాదరక్షలు ధరించా.. బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి.**





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మే 06:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మమతా బెనర్జీ అరాచక పరిపాలన కు నిరసనగా తాను పాదరక్షలు ధరించకుండా తిరిగానని బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి తెలిపారు. భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయం లో గురువారం బుధవారం తాను 21 నెలలుగా పాదరక్షలు విడిచి తిరుగుతున్న వైనాన్ని, మమతా బెనర్జీ ప్రభుత్వం ఘోర పరాజయం తరువాత తిరిగి పాదరక్షలు ధరించడాన్ని ఆమె వివరించారు. మహిళలు అమాయకులపై అనేక అకృత్యాలు అత్యాచారాలు జరిగినా ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. 2024 ఆగస్టు నెలలో కోల్కతా లోని ఆర్ జి కార్ ఆస్పత్రిలో విధి నిర్వహణలో ఉన్న మెడికో అత్యాచారానికి, దారుణ హత్యకు గురైతే స్వయంగా రాష్ట్ర హోమ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ బాధ్యతలు చూస్తున్న సి ఎం మమతా బెనర్జీ ఏమాత్రం పట్టించుకోకుండా మహిళా వైద్యురాలి కేసును తప్పుదారి పట్టించారన్నారు. ఈఘటనతో తీవ్ర ఆవేదన ఆందోళనకు గురయ్యానని, ఒక మహిళా ముఖ్యమంత్రి గా ఉండి కూడా మెడికో యువతి పై జరిగిన దారుణాన్ని పట్టించుకోని మమతా బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరాచక వైఖరికి నిరసన గా తాను చెప్పులు ధరించడం మానుకున్నానని చెప్పారు. మమత బెనర్జీ ప్రభుత్వం పరిపాలనలో మహిళలు, అనేక అత్యాచారాలు హత్యలు జరుగుతున్న నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోగా, కేసులను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించాలని మండిపడ్డారు. హిందువులను అమాయక ప్రజలను ఆ ప్రభుత్వ పరిపాలన తీవ్రంగా అణిచివేశారు అన్నారు. మహిళలను అవమానించే ఏ ప్రభుత్వము మనజాలదన్నారు. దీనికి నిదర్శనమే బెంగాల్లో రెండుమూల్ కాంగ్రెస్ మమతా బెనర్జీ జయమని వ్యాఖ్యానించారు.మమతా బెనర్జీ.. ఆమె పార్టీ గద్దె దిగేవరకు అదే విధానాన్ని కొనసాగించానని వివరించారు. పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఘోర పరాజయం తరువాత తిరిగి పాదరక్షలు ధరించానని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వ పాలన మహిళలపై అత్యాచారాలు అత్యాకాండ నిత్యకృత్యామయ్యాయన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వ అణిచివేత విధానాలపై సోదరి భోగిరెడ్డి ఆదిలక్ష్మి తీవ్రంగా నిరసించారన్నారు. మమతా బెనర్జీ గద్దె దిగే వరకు తాను చెప్పులు ధరించినని నాడు శపధం చేశారన్నారు. నేడు తృణ మూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర పరాజయం చెందాక ఆమె పాదరక్షలు ధరించారని తెలిపారు. ఈ ఈ సమావేశంలో బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి తాడాల సూర్యకుమారి, గంటా వెంకట లక్ష్మి, యువమోర్చ జిల్లా కార్యదర్శి మానేపల్లి భార్గవ్ పాల్గొన్నారు.

## జనసైనికులు క్రియాశీలంగా ఉండాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 06:**జనసేన కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ వ్యవహారాల్లోనూ క్రియాశీలంగా ఉండాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు స్థానిక జనసేన కార్యాలయంలో బుధవారం ఆత్మీయ సన్మానం చేశారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన మానే గణేష్, మాదిరెడ్డి రమేష్ లకు మోటార్ సైకిళ్లను జనసేన పార్టీ తరపున బహుకరించారు.500 పైగా సభ్యత్వాలు చేసిన 8 మందికి సెల్ ఫోన్లు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీని అత్యంత బలోపేతం చేసిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కూటమిలో ఎవరు బరిలో ఉన్న తిరిగి లేని విజయం సాధించే దిశగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామన్నారు. ఈ సత్కారం కార్యకర్తలందరికీ జరిగిన సత్కారంగా భావించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని ప్రోత్సహించడం కోసం ప్రయోగాత్మకంగా ఈ సత్కార కార్యక్రమం చేశామని అన్నారు.280 మంది సాధకులు రిజిస్టర్ కాగా 140 మంది క్రియాశీలంగా పనిచేశారని అన్నారు. సభ్యత్వ నమోదు చేసే కార్యకర్తలను సాధకులుగా పవన్ కళ్యాణ్ నామకరణం చేశారని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో విజయం సాధించిన విజయ్ కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ రంగం నుంచి వచ్చి ఓటుకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా ఆదర్శ వంతంగా మంచి ఫలితాలు సాధించారని అన్నారు. తమిళనాడుతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పోల్చడం సరి కాదన్నారు. అక్కడికి ఇక్కడికి భిన్న రాజకీయ పరిస్థితులు ఉంటాయన్నారు 2019లో పవన్ పై అభిమానం ఉన్నప్పటికీ ,వైఎస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న సానుభూతి కారణంగా జగన్ ను గెలిపించారని అన్నారు.ఇప్పుడు విజయ్ కూడా సింగిల్ కాదని కూటమి ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ ఏం జరిగినా పవన్ ను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వ్యాఖ్యానాలు చేయటం వైసిపి నేతలకు ఒక దురాలవాటుగా మారిందని అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలను జనసైనికులు తిప్పికొట్టాలన్నారు. చురుగ్గా స్పందించాలన్నారు. మనం అధికారంలో ఉన్నాం కానీ ఏమీ జరగటంలేదనే నిరాశ ను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వ పరిమితులను అర్థం చేసుకోవాలన్నారు. జనసేన సిద్ధాంతాలను,పవన్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి జనసైనికులు మరింత క్రియాశీలంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# 5 లక్షల సీఎం సహాయనిధి బొలిశెట్టి శ్రీనివాస్ కృషితో వైద్య సహాయం

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 06:** వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి కృషితో వెంటనే వైద్య సహాయం అందజేస్తున్నామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే పోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తొమ్మిదో వార్డుకు చెందిన జ్ఞానేశ్ కు రూ.5 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానేశ్ మెదడుకు ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చును త్వరితంగా ఇప్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ , రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి వెలకట్టలేనిదని పేదవారి ఆరోగ్యం మెరుగుపడేలా ప్రధానమంత్రి సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో సీఎం సహాయ నిధి అందించి పేదవారి ఆరోగ్యం మెరుగుపరిచామని రాష్ట్ర సచివాలయంలో వివిధ విభాగాల ఉద్యోగులను సంప్రదించి వేగంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య సహాయం విషయంలో పేదవారికి నిరంతరం సహాయం చేస్తూనే ఉంటామని, గత రెండేళ్లలో సుమారు రూ. 7 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధిని బాధితులకు అందించామని వివరించారు. వైద్య సహాయం కోసం ఎవరైనా మా కార్యాలయంలో సంప్రదించవచ్చుని, వారికి సకాలంలో సహాయం అందే విధంగా ఏర్పాట్లు చేశారని తెలియజేశారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జ్ఞానేష్ కు వైద్య సహాయం కోసం కృషిచేసిన జనసేన నాయకుడు నలగంచు రాంబాబుకు ఆయన అభినందనలు



తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, అడ్డగర్ల సూరి, కూటమి పాల్గొన్నారు.

# రహదారి ప్రమాద కూలీలను పరామర్శించిన ఎమ్మెల్యే మద్దిపాటి







**గోపాలపురం,పెన్ పవర్ మే 6:**నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం చిన్నాయగూడెం గ్రామంలో బుధవారం రహదారి ప్రమాదం చోటుచేసుకుంది.కూలీలను పొలం పనికి తీసుకుని వెళ్తున్న ఆటో బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కొందరు కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను స్థానికులు వైద్యం నిమిత్తం కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రోజువారీ కూలీల ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు తన రోజువారీ కార్యక్రమాలు మధ్యలో ఆపేసి హుటాహుటిన కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు.అక్కడ రోగులను పరామర్శించి ఓదార్చారు.సంబంధిత వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఇదిలా ఉంటే రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారి మహిళా కూలీల ఆర్థిక దుస్థితిని గమనించిన ఎమ్మెల్యే స్పందించార్.క్షతగాత్రులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున తక్షణ సహాయం అందించడంతో పాటు వారికి తినడానికి నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యే వెంకట్రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు
- విచారణ జరిపి న్యాయం చేస్తాం
- జె.సి మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మే 06:** రాజమండ్రి మున్సిపల్ కార్మికురాలు రాయి లక్ష్మి గత నెల 8 న రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్ వార్డ్ లో జాయిన్ అయ్యారు. పొట్ట భాగంలో కంతి ఉండటంతో అదే నెల 10 వ తేదీన ఆమె కు డాక్టర్ సౌజన్య, శిరీష లు ఆపరేషన్ చేశారు. 10 రోజుల తర్వాత ఇంటికి వచ్చిన ఆమెకు యూరిన్ ఆగక పోవడం తో మరల డాక్టర్స్ ను సంప్రదించారు. దీంతో ఆమెను చికిత్స కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించారు అక్కడ స్కానింగ్ లో వైద్యులు నిర్లక్షంగా చికిత్స చేశారని చెప్పారు

దీనితో ఆమె కు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక బొమ్మూరు జాయిన్ కలెక్టర్ కి వివరించగా విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి దుర్గమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, రాయి మురళి, కార్మిక్ బాబు ముత్యాలరాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ కేటాయింపులో జాప్యం..



కోటి కేశవరం రైతులతో సుధీర్ కుమార్..

**కోరుకొండ, పెన్ పవర్, మే 6:**జిల్లా పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు సకాలంలో సీఎంఆర్ లక్ష్యాలు కేటాయించకపోవడం వల్ల ధాన్యం తరలింపులో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

మిల్లర్ల సిండికేట్ స్థానిక మిల్లర్లు సిండికేట్‌గా మారి ప్రభుత్వ నిబంధనలను పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం ధరల్లో కోతలు పడుతున్నాయి.

కోటి కేశవరం గ్రామంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు కష్టపడి పండించిన పంటను మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, దీనివల్ల పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులకు అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు

ఈ సమస్యపై తీసుకోవాల్సిన చర్యలు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేరుగా పర్యవేక్షించాలి.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లులకు ధాన్యం కేటాయింపులను నిలిపివేసి, అవసరమైతే బ్లాక్‌లిస్టులో పెట్టేలా చర్యలు తీసుకోవాలి. ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, తేమ శాతం పేరుతో జరిగే మోసాలను అరికట్టాలి.

## నాటు పొగాకు రైతులను నిలువునా దోచేస్తున్న దళారులు







**గోపాలపురం,పెన్ పవర్ మే 6:**మెట్ట ప్రాంతంలోని రైతాంగం దశాబ్దాల తరబడి సంప్రదాయబద్ధంగా పండిస్తున్న పంట నాటు పొగాకు.ఇటు మెట్ట ప్రాంతంలోని తేలిక పార్టీ ఎర్ర నేలలతో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలోని నల్లరేగడి లంక భూముల్లో సైతం ఈ పంటను రైతులు సాంప్రదాయ బద్ధంగా సాగు చేస్తూ ఉంటారు.ముఖ్యంగా గోపాలపురం,కొయ్యలగూడెం మండలాల్లోని భీమోలు,గుడ్డిగూడెం,కొవ్వూరుపాడు,రాజంపాలెం గ్రామాలతో పాటు కొయ్యలగూడెం మండలం యర్రంపేట,రాజవరం,బయ్యనగూడెం,జంగారెడ్డిగూడెంలో పలు గ్రామాల రైతులు ఈ పంటను సాగు చేస్తూ జీవనం సాగిస్తూ ఉంటారు.అలాగే చిడిపి,వేగేశ్వరపురం లంక భూముల్లోని సైతం పండిస్తూ ఉంటారు.నాటు పొగాకును పల్లెల్లోని ప్రజానికం నిత్యం వాడే వస్తువుల్లో ఒకటిగా భావిస్తూ ఉంటారు.గత రెండు మూడు దశాబ్దాల కిందట వారి పరిస్థితిని పరిశీలిస్తే నూటికి 60 నుండి 70 మంది అన్ని వర్గాల ప్రజలు ఆడ మగ తేడా లేకుండా నాటు పొగాకును వినియోగించుకునేవారు.పురుషులు చుట్ల రూపంతో పాటు పొగాకును నోట్లో వేసుకుని నమిలేవారు.మహిళల సైతం నాటు పొగాకును చుట్టలుగా తిప్పుకొని తాగేవారు.అప్పట్లో పొగాకును వినియోగించే వారి సంఖ్య అధికంగా ఉండడంతో కొందరు పడా వ్యాపారులతో పాటు పల్లెల్లోని చిరు వ్యాపారులు సైకిల్ పై పొగాకును పెట్టుకుని గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తూ ఉండేవారు.కొందరి జీవితాల్లో నాటు పొగాకు నిత్య కృత్యంగా మారింది.ఉదయం లేచిన వెంటనే అలాగే అన్నం తిన్న తర్వాత పొగాకు చుట్ట తాగడం ఆనవాయితీగా మారింది.చుట్ట తాగడం వలన మెదడు చురుకుగా పనిచేయడం,జీర్ణవ్యవస్థ సక్రమంగా ఉండడం,పళ్లకు సంబంధించిన వ్యాధులు రాకపోవడం వంటి కారణాలవల్ల చుట్టను విచ్చలవిడిగా తాగేవారని పెద్దలు చెప్తున్నారు.ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ప్రజలు చుట్టలు తాగుతూనే ఉన్నారు.అయితే అటువంటి పంటను పండించిన రైతుల పరిస్తితి నేడు అధ్వానంగా మారింది.ఆరుగాలాలు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు.రేయింబవళ్లు శ్రమించి పంట పండిస్తే తీరా పంట చేతికి వచ్చిన తర్వాత కొనేవారు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.రైతుల వద్ద పొగాకు ఉంటే గిట్టుబాటు ధర లేకపోవడం మార్కెట్లో మంచి ధర ఉంటే రైతుల వద్ద పొగాకు లేకపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.గత ఏడాది ప్రారంభంలో పుట్టు పొగాకు ధర 80-90వేలు పలికింది.అనంతరం నెల రోజులకు మార్కెట్లో ధర పతనం కావడంతో పొగాకు కొన్ని నాథుడే కరువయ్యాడు.బలవంతంగా వ్యాపారులను ప్రతిమలాడి పుట్టు 20వేల రూపాయలకు విక్రయించే దుస్థితి రైతులకు ఏర్పడింది.ముందు అధిక ధరకు బేరం చేసుకున్న వ్యాపారులు డబ్బులు ఇచ్చే సమయంలో సగానికి సగం తగ్గించి రైతులకు ఇవ్వడం జరిగింది.ఈ ఏడాది పొగాకు ధర ప్రారంభంలో పుట్టు 50-60వేలు ఉండగా మార్కెట్లో ధర ఉండదన్న ఉద్దేశంతో రైతులు తమ పొగాకును వ్యాపారులకు విక్రయించారు.తీరా పొగాకు అయిపోయిన తర్వాత ప్రస్తుతం మార్కెట్లో పొగాకుకు గిరాకీ ఏర్పడి ధర పెరిగింది.అయితే రైతుల వద్ద పొగాకులేని పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో మార్కెట్లో ధర ఉన్న లేకపోయినా రైతులు మాత్రం ప్రతి ఏటా నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## నాలుగు మండలాల వ్యవసాయ అధికారుల సమావేశం . . .



**అడ్డతీగల ,పెన్ పవర్, మే06:**అడ్డతీగల మండలంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల తో సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. డీ.ఈ.వో మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ప్రతి రైతుకు తప్పనిసరిగా ఏ.పీ ఎఫ్ .ఆర్ రిజిస్ట్రేషన్ చేయించవలసిందిగా సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రతి పంటను ఈ పంట నమోదు చేయాలని తెలియజేశారు మరియు అర్హులైన కౌలుదారులందరికీ కౌలు కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . ఎరువుల వినియోగం తగ్గించడంలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏ .డి. ఏ సావిత్రి నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. అనంతరం నాలుగు మండలాల విత్తనాలు ఎరువులు, పురుగు మందుల డీలర్లతో కూడా సమావేశం నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు .మరియు రాబోయే ఖరీఫ్ సీజన్ కి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.

## జిల్లాలో నేరాల నియంత్రణకు డ్రోన్లతో పోలీసుల నిఘా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,మే 6** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశానుసారం జిల్లా లో ప్రజా భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు నేరాల నియంత్రణే ధ్యేయంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ ఆధారిత 'విజిబుల్ పోలీసింగ్' న్ని నిరంతరం నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడళ్లు, జనసమ్మర్థం గల ప్రాంతాలు, జాతరులు, నిర్మానుష్య ప్రదేశాల వద్ద డ్రోన్ల తో నిశిత పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ డ్రోన్లు పంపే రియల్ టైమ్ విజువల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించి ఉండటం వల్ల అత్యవసర సమయాల్లో పోలీసులు తక్షణమే స్పందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ప్రజల సహకారంతో ఈ సాంకేతిక పర్యవేక్షణ సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు.

అత్యవసర సహాయం కోసం :

112 --- పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్

1930 --- సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం181 --- మహిళల సహాయ కేంద్రం1098 --- బాలల సహాయ హెల్ప్‌లైన్,1933 -- యాంటీ డ్రగ్స్ హెల్ప్‌లైన్ నంబర్లకు వెంటనే ఫిర్యాదు చేయవచ్చని వివరించారు

# వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి. వైసీపీ నాయకులు.




**గోపాలపురం, పెన్ పవర్, మే 6.** అంతర్జాతీయ వాణిజ్య పంట అయిన వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దేవరపల్లిలో ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లు బోయిన వేణుగోపాల్, మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు, శ్రీనివాస నాయుడు, జక్కంపూడి రాజా, పార్టీ ప్రతినిధులు గూడూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో రైతాంగం సాగు చేస్తున్న పంట వర్జీనియా అన్నారు. ఈ పంటను రైతులు దశాబ్దాలు తరబడి సాంప్రదాయబద్ధంగా సాగు చేస్తున్నారన్నారు. అత్యధిక పెట్టుబడి ప్రభుత్వానికి, రైతాంగానికి అధిక ఆదాయం ఇచ్చే ఈ పంట రైతులను నష్టాల ఊబిలోకి నెట్టివేస్తున్నదని ఆరోపించారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వేలం కేంద్రాలలో కొనుగోలు ప్రారంభించి నెల పైబడినప్పటికీ ఇప్పటికీ కొనుగోలు పూర్తిస్థాయిలో జరగకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు కొనుగోలులను ఉదృతం చేయడంతో పాటు పంట పండించిన రైతులకు నష్టం వాటిల్లకుండా గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్జీనియా పొగాకు రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com